# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 16 మే 2025

DIGITAL EDITION


# కాళేశ్వరం ను పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తా









ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సరస్వతి పుష్కరాల్లో భాగంగా హారతి కార్యక్రమంలో సీఎం, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సీఎం మాట్లాడుతూ.. కాళేశ్వరం అభివృద్ధి కోసం రూ.200 కోట్లు అయినా కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగాన్ని సీఎం అభినందించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం తొలిసారిగా టెంట్ సిటీ ఏర్పాటు చేశామన్నారు. "త్వరలోనే గోదావరి, కృష్ణా పుష్కరాలు కూడా రానున్నాయి. వచ్చే గోదావరి పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. గోదావరి, కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహించే అదృష్టం నాకు కలగనుంది" అని సీఎం అన్నారు.



# గెలుపు తెలంగాణ టీడీపీ పార్టీకి స్ఫూర్తి

ప్రజా గొంతుక డెస్క్ బూర్గంపాడు మండలం సారపాక లోని ఐటీసీ పిఎస్పీడి భద్రాచలం యూనిట్ లో ప్రతిష్టాత్మకంగా జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టిఎన్టీయూసీ వరుసగా రెండోసారి గెలుపొందడం తెలంగాణ తెలుగుదేశం పార్టీకి ఎంతో స్ఫూర్తినిచ్చిందని, టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.

# పిచ్చి వేశాలు వేస్తే తాట తీస్తాం..



ప్రజా గొంతుక డెస్క్ సోషల్ మీడియా హవా పెరుగుతున్న నేపథ్యంలో, పాపులారిటీ కోసం కొంతమంది యువత రోడ్లపై ప్రభుత్వ ఉద్యోగులను అడ్డగించడం, ప్రభుత్వ సేవలను ఆటంకపెట్టడం వంటి పనులు చేస్తున్నారు. ఎలాగైనా వైరల్ అవ్వాలన్న ఉద్దేశంతో ప్రాంక్ వీడియోలు చేస్తున్నారు. తాజాగా ఇదే అంశంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తీవ్రంగా స్పందించారు.



# యాదగిరిగుట్టను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచ సుందరీమణులు యాదగిరి గుట్టను సందర్శించారు. గురువారం సాయంత్రం గుట్టకు చేరుకున్న వీరికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుందరీమణులందరూలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు.తర్వాత అఖండ దీపారాధన మండపంలో నిర్వహించిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.మిస్ వరల్డ్ అందెగత్తెలు బుధవారం వరంగల్, ములుగు జిల్లాల్లో సందడి చేసిన సంగతి తెలిసిందే. తెలుగు తనం ఉట్టిపడేలా పట్టుచీర, పట్టు పరికిణీలు కట్టుకొని, తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిలను మరిపించేలా ప్రపంచ సుందరీమణులు రామప్ప ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామప్ప ఆలయ విశిష్టత, చరిత్రను అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతెన్నులను తనివితీరా తిలకించి ఫిదా అయ్యారు.

# అందాల భామలపై నీళ్లు పోస్తే కాళ్లు కడిగినట్టేనా?

ప్రజా గొంతుక డెస్క్ మహిళలతో అందాల భామల కాళ్లు కడిగిస్తారంటూ బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ఇది తీవ్ర అవమానకరమని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం మిస్ వరల్డ్ పోటీదారులు ములుగు, రామప్ప దేవాలయ పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంలోకి వెళ్లే ముందు అందాల భామలు కాళ్లు కడుక్కుని వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళలు నీళ్లు పోయడం వివాదాస్పదమైంది.తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో అందాల భామల హెరిటేజ్ వాక్ సక్సెస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కావాలనే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.



# భారత్‌కు ట్రంప్ యాపిల్ స్ట్రోక్





ప్రజా గొంతుక డెస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇండియా గురించి సంచలన వ్యాఖ్యలు చేసారు. భారత్ లో యాపిల్ కంపనీ విస్తరణకు సిద్దమవగా... ఇలా చేయడం అవసరం లేదని ఆ కంపనీ సీఈవో టిమ్ కుక్ కు సూచించినట్లు ట్రంప్ తెలిపారు.అమెరికాలోనే యాపిల్ కంపనీని విస్తరించాలని చెప్పినట్లు ట్రంప్ వెల్లడించారు."నేను నిన్న టిమ్ కుక్‌తో చర్చించా. యాపిల్ ఇండియాలో మరింత విస్తరించడానికి ప్రయత్నిస్తోందని వింటున్నాను. నాకు యాపిల్ ఉత్పత్తులు ఇండియాలో తయారుచేయడం ఇష్టం లేదు. ఎందుకంటే ఇండియా ప్రపంచంలోనే అత్యధిక సుంకాలు విధించే దేశాలలో ఒకటి, కాబట్టి ఇండియాలో అమ్మడం చాలా కష్టం" అని టిమ్ కుక్ తో చెప్పినట్లు ట్రంప్ వెల్లడించారు.ఇక ఇండియా అమెరికాకు దాదాపు సున్నా సుంకాలతో కూడిన ఒప్పందాన్ని ప్రతిపాదికంగా ఇచ్చిందని ప్రకటించారు. "వాళ్ళు మాకు ఒక డీల్ ఆఫర్ చేశారు, అందులో వాళ్ళు మన దగ్గర ఏ సుంకం వసూలు చేయమని చెప్పారు," అని ఇండియా గురించి దోహాలో జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ వెల్లడించారు.

# రైతు ముంగిట శాస్త్రవేత్తలు

## సర్వారం రైతులకు నీటి కుంటలపై అవగాహన

ప్రజా గొంతుక న్యూస్ మే 15/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(సుజాతనగర్) రైతులకు వ్యవసాయంలో మెరుగైన పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) శాస్త్రవేత్తలు నేడు సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా? వి. లక్ష్మి నారాయణమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలో తగినంత వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, అది సరైన సమయంలో, సరైన మోతాదులో లేకపోవడం వల్ల పంట నష్టం మరియు నీటి వృధా అధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రతి రైతు తమ వ్యవసాయ పొలంలో తప్పనిసరిగా నీటి కుంటలను నిర్మించుకోవాలని ఆమె సూచించారు. ఇలా నిర్మించుకున్న నీటి కుంటల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి, పంట యొక్క కీలకమైన సమయంలో ఉపయోగించుకోవచ్చని ఆమె వివరించారు. మండల వ్యవసాయ అధికారిణి నర్మద మాట్లాడుతూ, రైతులు ఈ నీటి కుంటలను ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకునే అవకాశముందని తెలియజేశారు. ఈ పథకం ద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త బి శివ, ఉద్యాన అధికారిణి స్రవంతి, విస్తరణ అధికారిణి ప్రనూష పాటు 62 మంది రైతు సోదరులు పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు నీటి కుంటల నిర్మాణం, నిర్వహణ మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమం రైతులకు నీటి సంరక్షణ మరియు పంటల సాగులో మెరుగైన పద్ధతులపై అవగాహన కల్పించిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు.



# అయిజ మున్సిపాలిటీ పరిధిలో

## జాతీయ వ్యాధుల నియంత్రణ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /జోగులాంబ గద్వాల్

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలో ఈ రోజు ఉదయం మడ్డి గుంత వీధి 19 వార్డు నందు ఐజ పిఎస్ ప్రమీల ఏఎన్ఎం ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఉచితంగా షుగర్ మరియు బీపీ పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా వర్షాకాలం వస్తున్న సందర్భంలో దోమల బెడద నుండి ఏ విధంగా తప్పించుకోవాలి,అంటువ్యాధుల నుండి ఏ విధంగా రక్షణ పొందాలి అని వివరించి వివిధ ఆరోగ్య సమస్యలను ఎలా నివారించుకోవాలో ప్రజలకు వివరించడం జరిగింది . ఇట్టికార్యక్రమంలో ప్రమీల (ఏఎన్ఎం) ఆశ వర్కర్లు లక్ష్మీదేవి,సుజాత, జ్యోతి,మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతిమరోఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/జోగులాంబ గద్వాల్




జోగులాంబ గద్వాల్ జిల్లా ఎర్రవల్లి మండల పరిధిలో ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే అయిజ మండలం గుడిదొడ్డి గ్రామానికి చెందిన భూషణ్ రెడ్డి తన భార్య తిమ్మమ్మ, కుమారుడు జగన్మోహన్ రెడ్డి తో కలిసి బైకుపై పెబ్బేరు మండలం గంగారం గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో ఎర్రవల్లి మండలం జింకలపల్లి స్టేజి సమీపంలో 44వ జాతీయ రహదారిపై వీరీ బైకును గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భూషణ్ రెడ్డి భార్య తిమ్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. భూషణ్ రెడ్డి, కుమారుడు జగన్మోహన్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన హైవే అంబులెన్స్ లో గద్వాల ఆసుపత్రికి తరలించామని హైవే అంబులెన్స్ ఈఎంటి వెంకటేష్, పైలెట్ ప్రవీణ్ గౌడ్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# నామకరణమహోత్సవం లో పాల్గొన్న

యువ అడ్వకేట్ మణిధర్ గౌడ్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే15( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్నియోజవర్గం,ఇటిక్యాల మండలం, ధర్మావరం గ్రామం నందు జరిగిన దస్తావేజు లేఖరి కార్తీక్ గౌడ్ కుమార్తె నామకరణ మహోత్సవములో పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించిన యువ అడ్వకేట్ మణిధర్ గౌడ్ తోటి అడ్వకేట్లు కార్తీక్ మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.



# భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన.

-నందిన్నె కాంగ్రెస్ పార్టీ నాయకులు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేటి దోడ్డిమండలం నందిన్నె గ్రామానికి చెందిన హోటల్ వానలయ్య అనారోగ్యం తో మృతిచెందాడు... వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జాతీయ వ్యాధుల నియంత్రణ కార్యక్రమం.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ అయిజాపట్టణ పరిధిలో15-05-2025 నాడు మడ్డి గుంత వీధి 19 వార్డు నందు అయిజాపిఎస్ ప్రమీల ఏఎన్ఎం%ఎ%ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఉచితంగా షుగర్ మరియు బీపీ పరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా వర్షాకాలం వస్తున్న సందర్భంలో దోమల బెడద ఏ విధంగా తప్పించుకోవాలి,అంటువ్యాధుల నుండి ఏ విధంగా రక్షణ పొందాలి వివిధ ఆరోగ్య సమస్యలను ఎలా నివారించుకోవాలో ప్రజలకు వివరించడం జరిగింది . ఇట్టికార్యక్రమంలో ప్రమీల (ఏఎన్ఎం) ఆశ వర్కర్లులక్ష్మీదేవి,సుజాత, జ్యోతి,మరియు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తనగలలో ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న...

-రాష్ట్ర టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర దొడ్డి వెంకట రాములు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజాగొంతు):



జోగులాంబ గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం, తనగలలో గ్రామంలో మా మిత్రుడు కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడు ప్రవీణ్ రెడ్డి తనగల జైరెడ్డి కూతురు ఏఈ స్వాతి ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కన్స్యూమర్ ఫోరం చైర్మన్ బండారి భాస్కర్ తో కలిసి పాల్గొనడం జరిగింది. మల్లెం దొడ్డి సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, తనగల వెంకటేష్, తనగల చంద్రశేఖర్ రెడ్డి, గద్వాల సత్యమ్మ తదితరులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# ఆపరేషన్ కాగర్ పేరుతో సాగిస్తున్న సైనిక దాడులు బూటకపు ఎన్కౌంటర్ హత్యలను మానుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత ఎం గిరి డిమాండ్... 2025 జనవరి నుండి ఆపరేషన్ కగార్ పేరుతో తీవ్రస్థాయిలో కొనసాగిస్తున్న బూటకపు ఎన్కౌంటర్లను మానుకోవాలని నక్సలైట్ మావోయిస్టులైన ఆయుధాలు పట్టుకున్నంత మాత్రాన హత్యలు చేయమని భారత రాజ్యాంగం ఈ ప్రభుత్వాలకు చట్టబద్ధ హక్కులేమి ఇవ్వలేదని ఒకవేళ తప్పు చేసిన చట్టపరంగా శిక్షించాల్సి ఉంటుందని చేసిన నేరాన్ని బట్టి శిక్షలు ఉంటాయి తప్ప పోలీసులు శిక్షిస్తే ప్రభుత్వ పాలన కోర్టులు సెక్షన్లు చట్టాలు ఎందుకని ప్రశ్నిస్తున్నాంకొన్ని కేసుల్లో ఎవరు ఫిర్యాదు చేయకపోయినా కోర్టులే స్పందించి సుమోటోగా తీసుకున్న అనేక సందర్భాలు ఉన్నాయి ఇంత దారుణ మారణ ఖండ జరుగుతుంటే కోర్టులు పట్టించుకోకపోవడం శోచనీయం కార్మిక రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని దేశవ్యాప్తంగా ఈనెల 20న భారత గ్రామీణ బందును విజయవంతం చేయడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలకు ప్రజలు పెద్ద ఎత్తున కదిలి తమ నిరసన తెలియజేయాలని కోరుతున్నాం. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా తమ దేశ మార్కెట్ ని విస్తరించుకోవడం కోసం తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి వాణిజ్యం సుంకాలు పేరుతో బెదిరింపులకు దిగుతున్నాడు తమ దేశంలోకి దిగుమతయే వస్తువులకు భారీ సుంకాలు విధిస్తూ తను ఎగుమతి చేసే వస్తువులకు మాత్రం సుంకాలు తగ్గించాలని కోరడం ద్వంద నీతి తప్ప మరొకటి కాదు ఈ దేశ దోపిడి పాలకవర్గాలు ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తులుగా మారి ఈ దేశ సార్వభౌమ అధికారాన్ని అమెరికా పాదాల కింద తాకట్టు పెట్టారని అందుకు చక్కటి ఉదాహరణ ఇండియా పాకిస్తాన్ మధ్య జరిగిన కాల్పులు విరమణ ఒప్పందం దేశంలో అనేకమంది మేధావులు యుద్ధం వద్దు శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పినందుకు దేశద్రోహులని తప్పుడు ప్రచారం చేసి పెద్ద ఎత్తున ట్రోలింగ్ పాల్పడ్డారు ఇప్పటికైనా బిజెపి తన స్వార్థ రాజకీయాలు మానుకోవాలి ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు గోవిందరావు రవి భాస్కరరావు తదితరులు పాల్గొన్నరు.

# పేద ప్రజలకు అందని ద్రాక్ష గా మారిన ఇందిరమ్మ ఇళ్లు.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లో గల గ్రామపంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు పేద వారికి గడ్డి ఇల్లు ఉన్న వారికి మాత్రమే మంజూరు చేస్తాము అని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది కాని మండలంలో పేద వారిని వదిలేసి అర్హులకు కాకుండా అనర్హులకు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబసభ్యులకు అధికార పార్టీ నాయకులకు ఇళ్లు ఉన్న వారికి మంజూరు చేస్తున్నారు చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తాటి గుంపు ప్రజల ఆవేదన ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక పారదర్శకంగా జరగటం లేదు గ్రామ సభలో అధికారులు ఆర్భాటంగా ఇల్లు లబ్ధిదారులను ప్రకటించారు కాని ఇప్పుడు మండలం మొత్తం 700 మాత్రమే మంజూరు చేశారు దాని లో కూడా కాంగ్రెస్ పార్టీ వారు తల ఇంత వాటాలు వేసుకొని అనర్హులకు ఇల్లు కేటాయిస్తున్నారు ఇది ఎవరో చెప్పిన మాటలు కాదు సాక్షాతూ అధికార పార్టీ మండల నాయకులు బహిరంగంగా పత్రిక ప్రకటన కూడా ఇచ్చారు మండలంలో అనేక గ్రామాల్లో పేద ప్రజలు గడ్డి గుడెసులు వారిని వదిలేసి ఇష్టారాజ్యంగా లిస్టు తయారు చేస్తున్నారు.అధికారులు కూడా లిస్టు బయట పెట్టడం లేదు తక్షణం జిల్లా కలెక్టర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో చోటుచేసుకున్న అవకతవకలు పై విచారణ చేసి నిరుపేద మహిళలకు న్యాయం చేయాలి అని బి.ఆ.ర్.ఎస్ పార్టీ తరుపున కోరుతున్నాం అధికారులు ఈ విషయంపై స్పందించకపోతే అతిత్వరలో ఇట్టి విషయంపై ఆందోళనకు దిగుతామని తెలిపారు.ఇకపోతే మండలం లో మరో పెద్ద సమస్య మంచినీటి సమస్య గత 10 రోజుల నుండి తాగడానికి నీళ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఎండలు తీవ్రంగా ఉన్న మే నెలలో మిషన్ భగీరథ అధికారులు నీరు సరఫరా చేయడం లేదు నీటి సమస్య పై ఇందిరమ్మ ఇళ్ల సమస్య పై కలెక్టర్ స్పందించి ప్రజలకు న్యాయం చేయాని ఎడల బిఆర్ యస్ పార్టీ ప్రజల తరపున ఉద్యమం చేపడతామని తెలియజేస్తున్నాము.

# నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



అంతపేట గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గతంలో నిరుపేదలకు ఇచ్చిన భూమిని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆర్డిఓ శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అంతపేట గ్రామంలో నిరుపేదల ఇండ్ల స్థలాలకు సర్వేనెంబర్ 6/ఉ లో పట్టాలు ఇచ్చారని తమ భూమి దగ్గరికి లబ్ధిదారులు వెళ్తే అధికారులు అడ్డగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 1999 సంవత్సరంలో అంతంపేటగ్రామంలో ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ఆనాటి ప్రభుత్వం గుర్తించి 150 మందికి పట్టా సర్టిఫికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వం తమ గ్రామంలో గుడిసెలు వేసుకుంటే అప్పటి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. నిరుపేదలకు పట్టాలు ఇచ్చి, ఆ స్థలంలో మౌలిక వసతులు లేకపోవడం వలన ఇండ్ల నిర్మాణం చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, చండూరు సిపిఎం మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, గట్టుప్పల సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, , గ్రామ శాఖ కార్యదర్శి అయితరాజు లక్ష్మయ్య, గూడెం నరసింహ, పెంటయ్య,సీపీఎం అంతంపేట నాయకులు తెలుసూరి సైదులు, మాధగోని కోటమ్మ, సత్తమ్మ నరసింహ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి.తోటమల్ల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ రాక... – బడుగు, బలహీన వర్గాల ప్రజలు వేలాదిగా తరలిరండి. – జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.తోటమల్ల రమణమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం,జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ హాల్లో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తెలంగాణ సామాజిక ఉద్యమకారులు,తెలంగాణ నిప్పు కణిక,గౌరవ ఎం ఎల్ సి డాక్టర్ అద్దంకి దయాకర్ పాల్గొననున్నారని,కావున ఈ సదస్సుకు వేలాదిగా బడుగు,బలహీన వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి పిలుపునిచ్చారు.మే,25 ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు,పలు ప్రజా, కుల సంఘాలు, సంయుక్తంగా భద్రాచలం పట్టణం లోని కేకే ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుని పురస్కరించుకొని గురువారం జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రచించి 77 సంవత్సరాలైనా 140 కోట్ల మందిని ఏకం చేస్తూనే ఉందని,ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా పాలనా వ్యవస్థలను నేటికీ చెక్కుచెదరకుండా కాపాడుతుందని ఆయన అన్నారు.అలాగే భారత రాజ్యాంగం ఇంత గొప్పగా ఉందంటే అది కేవలం అంబేద్కర్ జ్ఞాన శీలత, దీర్ఘ దృష్టి అనే విషయం గుర్తుంచుకోవాలని, అటువంటి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుయుక్తులను తిప్పుకొట్టడానికి సమాజం ఏకం కావాలనే లక్ష్యంతో ఈనెల 25న భద్రాచలం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా గౌరవ పార్లమెంట్ సభ్యులు, గౌరవ జిల్లా ఎమ్మెల్యేలు, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, పలువురు రాష్ట్ర నాయకులు,పలు సంఘాలకు చెందిన నాయకులు,పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు,మేధావులు, విద్యావేత్తలు, అంబేద్కర్ వాదులు,పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ ఎడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, మహిళా జిల్లా కార్యదర్శి మద్దేటి జయ,చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు,ఐటీసీ ఉద్యోగ సంఘాల నాయకులు కొంగూరు శ్యామ్, నాయకులు కార్లపూడి సుందర్ పాల్, పప్పుల జయ,బొజ్జ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన...

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు .

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గ%శీ% ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే విజయుడు హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల పెళ్లి కానుకగా ప్రభుత్వం లక్ష 116 రూపాయలు ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకో వాలని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలంపూర్,ఐజ,ఉండవెల్లి,ఇటిక్యాల,మానవపాడు,వడ్డేపల్లి,రాజోలి, ఎర్రవల్లి, మండలాలకు చెందిన “70 మంది లబ్ధిదారులకు 70లక్షల 8వేల 120రూపాయలు కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్” %ఒ% సీఎంఆ ర్ఎఫ్ 102 మంది లబ్ధిదారులకు 25 లక్షల 88వేల 500రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దారులు రెవెన్యూ సిబ్బంది,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో ట్యాంపరింగ్ మోసం.. వెలుగులోకి సంచలన విషయాలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తెలంగాణ ఆర్టీసీ సంస్థలో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లాలోని పరిగి బస్ డిపోలో వాహనాల ఇంజన్,ఛాసిస్ నంబర్ల ట్యాంపరింగ్ జరిగింది.ఈ వ్యవహారం స్థానికంగా కలకలం సృష్టించింది. ఈ మోసం ఆర్టీసీ సంస్థ ప్రతిష్టను దెబ్బతీసింది.గత సంవత్సరం అక్టోబర్లో సరైన పత్రాలు లేవని ఓ బోరుబండిని పోలీసులు సీజ్ చేశారు. పోలీసులు,రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేసి వాహన యజమానిపై కేసు నమోదు చేశారు.బోరుబండిని సెక్యూరిటీ కోసం పోలీసులు పరిగి బస్ డిపోలో ఉంచారు. అయితే ఆర్టీసీ సిబ్బందికి కాసుల ఆశ చూపి గుట్టుచప్పుడు కాకుండా వాహన ఇంజన్ నంబర్, చేసిస్ నంబర్ను సదరు యజమాని మార్చివేశాడు. మార్చిన నంబర్ల ఆధారంగా కోర్టును తప్పుదోవ పట్టించి పోలీసులకు బండి రిలీజ్ ఆర్డర్ పంపినట్లుగా ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంలో పోలీసులు, ఆర్టీసీ డిపో మేనేజర్ దాట వేసే ధోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయం బయటకు చెప్పడానికి రెండు శాఖల అధికారులు జంకుతున్నారు. అయితే ఈ ట్యాంపరింగ్ వ్యవహారం ఆర్టీసీ ఉన్నతాధికారులకు, ఆర్టీసీ ఎండీ సజ్జనార్కు చేరింది. ఈ వ్యవహారంలో పోలీసుల తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

# రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తి వేయాలి.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మునుగోడు నియోజకవర్గ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఆధారంగానే ఎంపిక చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బి ఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ తీవ్రంగా ఖండించారు.సిబిల్ స్కోర్ నిబంధన వెంటనే ఎత్తివేయాలని లేని యెడల యావత్ తెలంగాణ రాష్ట్ర యువత పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతాయి అని హెచ్చరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ ఇబీసీ లలో ఉన్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6000 కోట్ల రూపాయలతో 5లక్షల మందికి రుణాలు ఇవ్వాలని నిర్ణయం చేసి దరఖాస్థులు స్వీకరించింది. ప్రభుత్వ నిర్ణయతో 16 లక్షల మంది నిరుద్యోగ యువత, నిరుపేదలు, దళితులు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్థులు స్వీకారణ పూర్తి అయిన తరువాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం లబ్ధిదారుల నోట్లో మట్టికోట్టడమే అవుతుంది అని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం ఊసే లేదని, 1లక్ష నుండి 4లక్షల నిబంధనతో పేదల బతుకుల్లో ఇలాంటి మార్పు రాదని అన్నారు. కనీసం 10లక్షలు వరకు నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందిచలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధన ఎవ్వరి ప్రయోజనలకోసం. ప్రభుత్వం నిర్ణయం వలన అనేక మంది పేదలకు ఒక్కరికి కూడా రాజీవ్ యువ వికాసం రుణాలు వచ్చే అవకాశం లేదనీ అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తుందనీ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం వెంటనే చేపట్టాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా జిల్లా సస్యశ్యామలంగా మారడానికి అవకాశం ఉందనీ, కానీ నేటి ప్రభుత్వ విధానాల వలన జిల్లాకు చుక్క నీరు కూడా దక్కే అవకాశం లేకుండా పోతుందని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వంపై మండి పడింది. సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటి సాధన ఉద్యమంలో రైతులందరూ పాల్గొని సాగునీటి సాధన పోరులో భాగస్వాములు కావాలని రైతులకు పిలుపునిచ్చింది.2003 నుండి దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం దశలవారీగా ఆందోళనలు జరిగాయనీ, 2007 కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అశ్వాపురం మండలం కమ్మరగూడెంలో రాజీవ్ సాగర్, కుకునూరు మండలం రుద్రం కోట వద్ద ఇందిరా సాగర్ పేర్లతో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారనీ, పైపులైన్ పనులు కొంతవరకు జరిగి మధ్యలోనే ఆగిపోయిందనీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2016 లో రోళ్లపాడు వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేశారని కానీ కొన్ని అననుకూల పరిస్థితుల వలన ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదనీ, 2018లో ప్రభుత్వం పునర్ పరిశీలన చేసి రాజీవ్ సాగర్ ఇందిరా సాగర్ లను కలుపుతూ ఎత్తిపోతల పథకంగా మార్చి 19900 కోట్ల అంచనా వ్యాయామంతో అశ్వాపురం మండలం కమ్మరిగూడెం వద్ద నిర్మాణం చేపట్టారనీ. ప్రధాన కాలువ తవ్వడం జరిగిందనీ గుర్తుచేశారు. 320 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పూర్తి చేస్తేనే సీతమ్మ సాగర్ కాలువకి నీరు చేరుతుందనీ,సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులు పూర్తి కాలేదు కానీ, ప్రాజెక్టు పూర్తయినట్లుగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవాలు చేశారనీ ఎద్దేవా చేశారు.ప్రధాన కాలువను ఏన్కూరులోని సాగర్ కాలువ వద్ద కలిపారనీ దీనివలన ప్రాజెక్టు పూర్తయితే నీరు మొత్తం ఏన్కూరు సాగర కాలువ నుండి సత్తుపల్లి మీదుగా ఆంధ్ర ప్రాంతం వరకు వెళ్తాయని అన్నారు. మన జిల్లాలో ఒక ఎకరానికి కూడా నీరు రాదని మన జిల్లాలో నీరు రావాలంటే డిస్ట్రిబ్యూటర్ కాలువలు తవ్వటానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని, డిస్ట్రిబ్యూటర్ కాలువలు తవ్వకుండా మన జిల్లాలో వ్యవసాయానికి నీరు వచ్చే అవకాశం లేదని ప్రాజెక్టు కి భూములు ఇచ్చింది మనం, నష్టపోయింది మనం, మన భూముల గుండా నీరు ప్రవహిస్తున్నా కానీ ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది చాలా అన్యాయం అని ప్రభుత్వం చేసే ఈ అన్యాయాన్ని తిప్పికొట్టి మన గ్రామాలకు సాగునీరు వచ్చేంతవరకు జరుగుతున్న పోరులో రైతులు భాగస్వాములు కావాలని తెలంగాణ రైతు సంఘం పిలుపునిచ్చింది. - ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చర్ల మండల రైతుల ఆకాంక్ష గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1999 - 2004 మధ్యకాలంలోనూ అలాగే 2014 -18 మధ్యకాలంలో సిపిఎం పార్టీ నుండి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన స్వర్గీయ సున్నం రాజయ్య అసెంబ్లీలో ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చర్ల మండల రైతుల ఆకాంక్ష అని, చెక్ డ్యాం నిర్మాణం జరిగితే వేల ఎకరాల సాగు భూమికి నీరందుతుందని దానివలన రైతుల కళ్ళలో ఆనందం, జీవితంలో వెలుగు నింపవచ్చని పలుమార్లు తన గళం వినిపించడం జరిగిందని చర్ల మండల రైతు సంఘం గుర్తు చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దుమ్ముగూడెం నుండి సుబ్బంపేట వరకు వాటర్ స్టోరేజ్ ఉంటుందని చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టును అనుసంధానం చేసి వద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపడితే చర్ల మండలంలో సుమారుగా 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం రైతుల కళ అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో వాగ్దానాలకే పరిమితం అవుతుంది గాని చెక్ డ్యాం నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని చర్ల మండలంలో చెక్ డ్యాం నిర్మాణమే ప్రధాన అజెండాగా నమ్మబలుకుతూ రైతులను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడమే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని చర్ల మండలంలోని ఒద్దిపేట చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి రైతులకు మేలు చేయాలని రైతుల ఆవేదన అర్థం చేసుకోవాలని తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ కోరింది. చెక్ డ్యాం నిర్మాణం చేపట్టకపోతే తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో రైతులను కూడ గట్టుకొని దశలవారీగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ అధ్యక్షులు సోంది నారాయణ,సెక్రెటరీ మచ్చా రామారావు, సభ్యులు శ్యామల వెంకటేశ్వర్లు, మల్లారపు నరసయ్య, శ్యామల కాంతయ్య,విస్సంపల్లి రమేష్ పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనమునందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర వాస్తవ్యులు ఆర్ టీ సీ మెకానిక్ గా వర్క్ చేస్తున్న చెకూరి మరియదాసు అన్నమ్మ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుమారుడు చెకూరి అనిల్ కుమార్ (సాఫ్ట్వేర్ హైదరాబాద్) మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. చెకూరి మరియదాసు గారు అన్నమ్మ మీకు పెళ్లి రోజు శుభాకాంక్షలు, మీరు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ, మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ, మీ కుమారుడు అనిల్ చేస్తున్న వర్క్ లో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగలని తనకు మంచి జీవిత భాగస్వామి రావాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము ఈ అన్న వితరణ కార్యక్రమంలో కడియాల జొర్నెస్ (ఆర్టీసీ కండక్టర్) పాల్గొన్నారు. అనిల్ అమ్మ నాన్నల పెళ్లిరోజును మానసిక దివ్యాంగ పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసేందుకు మీకు, మీ కుటుంబ సభ్యులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము, మధిర. 8328226423 9000328300.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గాల సమావేశం

-ముఖ్య అతిధిగా పార్లమెంట్ కన్వీనర్ ఇల్లేందుల రమేష్ ప్రజా గొంతుక సంగారెడ్డి



తెలుగుదేశం పార్టీ సంగారెడ్డి, పటాన్ చెరువు నియోజకవర్గాల సమావేశం ఆర్.శ్రీనివాస్ గౌడ్ , కరికే సత్యనారాయణ అధ్యక్షతన గురువారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ హాజరయ్యారు.ఈ సమావేశంలో ఇళ్లేందుల రమేష్ మాట్లాడుతూ.... పహిల్వాన్ ఉగ్రవాదుల దాడిని తెలుగుదేశం పార్టీ తరపున తీవ్రంగాఖండిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...దాడులు యావత్ దేశాన్ని కలచివేసింది అని ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన వారికి ఆపరేషన్ సింధూర లో పాకిస్తాన్ దాడులలో కోల్పోయిన వీరాజవాన్లకు సంతాపం ప్రకటించి ఆత్మశాంతి కలగాలని 2 నిముషాలు మౌనం పాటించారు.పాకిస్తాన్,పాకిస్థాన్ ఉగ్రవాదులు సంస్థలకు హెచ్చరిక చేస్తున్నామని మా దేశం జోలికి వస్తే మాదేశము పై ఉగ్రదాడులు చేస్తే మీ పాకిస్తాన్,పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలను కూకటి వేళ్ళతో పెకిలిస్తామని హెచ్చరిస్తూ దేశ రక్షణ విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏ నిర్ణయం తీసుకున్న మోడీ కి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కమిటీ ల ప్రతిపాదనలను రాష్ట్ర పార్టీ కి పంపడములో భాగంగా సంగారెడ్డి పఠాన్చేరు నియోజకవర్గ సమావేశాలు ఏర్పాటు చేసుకున్నామని త్వరిత గతంగా అన్ని కమిటీ ప్రతిపాదనలు రాష్ట్ర పార్టీ కి పంపించాలని తద్వారా పార్టీ మరింత బలోపేతంగా మారుతుందని ఈ సందర్భంగా తెలిపారు.తెలుగుదేశం పార్టీ తెలంగాణ లో అధికారం కోల్పోయి 21 ఏళ్ళు గడిచిన ఇంకా కార్యకర్తలు పట్టుదలతో పార్టీ ని నడిపిస్తున్నారని త్వరలో పార్టీ కి ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా తెలంగాణలో కూడా మంచి రోజులు రానున్నాయని తెలిపారు. తెలంగాణ ను అభివృద్ధి చేసిన పార్టీ ఏదన్నా ఉన్నదంటే అది తెలుగుదేశం పార్టీ అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ ను అభివృద్ధి లో అగ్రగామిగానిలిపారని ఈ సందర్భంగా తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చెర్మెన్ , పఠాన్ చేరు పరిశీలకులు ఆర్.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... పార్టీ లో అంకితభావంతో కార్యకర్తలు,నాయకులు పనిచేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే మన పార్టీ కి శ్రీరామ రక్ష అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మహనీయులు స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణా ను అభివృద్ధి పథంలో నడిపింది అని ఈ సందర్భంగా తెలిపారు.పఠాన్ చేరు ఆడహాక్ కమిటీ నాయకులు సంగారెడ్డి పార్టీ ఎన్నికల పరిశీలకులు కరికే సత్యనారాయణ మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ తెలంగాణాలో మెజార్టీ ఎమ్మెల్యేలను గెలుచుకుంటుందని తెలిపారు.తెలంగాణ కు ఆయువుపట్టు అయిన హైదరాబాద్ అగ్రగామిగా నిలిపింది చంద్రబాబు నాయుడు విజన్ అని , అన్ని గ్రామ,మండల ,నియోజక వర్గ కమిటీలను ను త్వరితగతిన పేర్లు ప్రతిపాదన లను రాష్ట్ర పార్టీ కి పంపాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో మెదక్ పార్లమెంటు టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ ,పఠాన్ చేరు , సంగారెడ్డిపార్టీ నియోజకవర్గ పరిశీలకులు ఆర్.శ్రీనివాస్ గౌడ్, కరికే సత్యనారాయణ నాయకులు వివి నర్సింలు,బందెన్న గౌడ్ ,మల్లేశం యాదవ్,ప్రకాష్ , హనుమంత రెడ్డి,మానేయ్య గౌడ్,సూర్యప్రకాష్ ,గోపాల్ ,రామచందర్ యాదవ్,అశోక్ ,రఫీక్,నహిమ్,అశోక్ కూమార్ ,నజీర్,చలపతి రావు,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.




## వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేసిన హెచ్.పీ. పెట్రోల్ బంకు యాజమాన్యం

వలిగొండ మే 15 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని హిందుస్థాన్ పెట్రోలియం హెచ్.పీ. యాజమాన్యం బుధవారం వాహనదారులకు. మజ్జిగ సరఫరా చేయడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు హెచ్పి యాజమాన్యం వారు ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో వాహనదారులకు ఇబ్బందులు కాకుండా చల్లటి మజ్జిగను సరఫరా చేస్తున్నామని తెలిపారు

## దిలాల్ పూర్ లో భద్రాచల రామయ్య తలంబ్రాల పంపిణీ

మొదటిసారి తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టమన్న గ్రామస్తులు
రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన ఆలయకమిటీ


భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాల పంపిణీ గురువారంనాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు గారు గజ్వేల్ మండల దిలాల్ పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయంలో తలంబ్రాల విశిష్టత వాటి పవిత్రత తెలియజేసి భక్తులందరికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు. భక్తికీమెచ్చి తిరిగి 100కిలోల తలంబ్రాలు అందించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోటి తలంబ్రాల్లో పాల్గొన్న వారికి అందిస్తున్నామన్నారు.తలంబ్రాలు మొదటిసారిగా అందుకోవడం మా అదృష్టం అని ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు సంతోష్ రెడ్డి, రాజేశంగుప్త, రఘుపతిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వేణుగోపాల్ చారి పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పోకల వెంకటనారాయణ నాగమణి దంపతుల కుమారుడు సుదర్శన్ మైన ల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి మధిర ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంశీకృష్ణ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మాజీ జెడ్పిటిసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరం శెట్టి నాగభూషణం నెల్లూరు విజయ్ సాకే దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# మండు టెండ-చెట్టు క్రింద...అందుకే

## మొక్కలు నాటుదాం -పెంచుదాం

సామాజిక సేవకులు -లంకా ప్రజా గోంతిక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

పర్యావరణ పరిరక్షణ మాటల్లో కాదు చేతల్లో చూపినప్పుడే ఆక్సిజన్ కు అర్థం ఉంటుంది నడి ఎండ కాలం 40నుండి 44డిగ్రీ లు సెంటిగ్రేడ్ కూ ఉష్ణ గ్రత పెరిగి నప్పుడు వంటిలో నీరంతా ఆవిరైపోయి వడదెబ్బ తగిలే అవకాశం వుంది అలాంటి అప్పుడు పొలం గాని ఇంటి పరిసరాల లో గాని రోడ్లు వెంటగాని చెట్టునీడ నా స్వేదా తీరు తాం పేద వాడి ఎయిర్ కండిషన్ చెట్టు నీడే ఆధారం కనుక మానవ మనగడకూ పర్యావరణ పరిరక్షణకూ ప్రతి వక్కరు సహకరించగలరు అని ప్రముఖ సామాజిక సేవకులు లంకా కొండయ్య సమాజానికి పిలుపు నిచ్చారు మొక్కలు నాటేటి కొందరు ఐతే వాటికీ నీరు పోసేది మరి కొందరు తయారు అవ్వాలి అదే విధంగా ఆ మొక్కలు ఎండి పోకుండా చూడావలసిన బాధ్యత మన అందరికి వుంది కొన్ని చోట్ల గతం లో నాటిన మొక్కలు నీరు లేక విల విల లాడుతున్నాయి.కొన్ని ప్రభుత్వ కార్యలయాల్లో కొన్ని మొక్కలు ఎండి పోతున్నయి కనుక మానవ ధర్మంగా ప్రతి ఆఫీస్ లో ఈవినింగ్ మొక్కలు తడిపి నీరు పోసే కార్యక్రమం పెట్టు కుంటే బాగుంటుంది అని కొండయ్య అభిప్రాయం వెళ్ళాబుచ్చుతున్నారు.మధిర చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఆలనాడు నాటినా మొక్కలు క్రింద అనేక మంది స్వేద తీరటం అదే విధంగా మధిర విజయవాడ రోడ్డులో చిరువ్యాపారులు చెట్టు నీడనా తన వ్యాపారం జరుపుకోవటం చెట్టు నీడ ప్రాముఖ్యత గురించి కొండయ్య ఆలోచన అవగాహన మనం అందరూ పాటిద్దాం మొక్కలు నాటుదాం పెంచుదాం.












# ముఖ్యమంత్రి సహాయ నిధిపేదలకు వరం..

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామాల, తండాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్,(సీఎం రిలీఫ్ ఫండ్) చెరవు ముందల తండా మూడావ సుజాత 1,12,000,మూడావత్ తయురి నాయక్ 60,000,కోట్ల వెంకట్ రెడ్డి బండ వెలికిచర్ల 60,000,కరణం నరేందర్ రావు బండ వెల్కిచర్ల 60,000,కాలే నీలమ్మ బండవెలికిచర్ల 12,500,నేనావత్ హరిత పురుషోత్తం కుల్కచర్ల 24,000,పాట్లవత్ చందర్ ఎర్ర లచ్చ తండా 34,000,పాతలవత్ తుకారాం ఎర్ర లచ్చ తండ 36,000,జర్పుల మోతిబాయ్ చెరువు ముందలి తండా 21,000,మొత్తం 4,19,500 రూపాయల చెక్కులను వివిధ గ్రామాలలోని లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్.ఆంజనేయులు ముదిరాజ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ గోపాల్ నాయక్,యూత్ విభాగం మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య, పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు ఉన్నారు.

# బాల్యవివాహాలపైఅవగాహన సదస్సు

బాల్య వివాహాలు చేయవద్దు.నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమా భార్గవి
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 15 :



మెదక్ జిల్లా శివంపేట మండలం,పిల్లలతో పాటు తల్లిదండ్రులకు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమా భార్గవి తెలిపారు. గురువారం మండలంలోని దొంతి వేణుగోపాల స్వామి జాతరలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, పిల్లలపై లైంగిక దాడి, గుడ్ టచ్, బాడ్ టచ్, బాలికల విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ హేమాభార్గవి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని అన్నారు. బాల్యవివాహాలు చేయవద్దని బాల్యవివాహాలు చేయడం వల్ల మానసిక, శారీరక ఎదుగుదల లేకపోవడం వల్ల అనర్థాలు జరుగుతాయని తెలిపారు. పిల్లలపై లైంగిక దాడులు ఎక్కువవుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రస్తుతం పోటీ పరీక్షలలో బాలికలే పైచేయి సాధిస్తున్నారని, బాలికలను కచ్చితంగా ఉన్నత చదువులు చదివించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వసుమతి, బాలల పరిరక్షణ కమిటీ కోఆర్డినేటర్లు శంకర్, సరిత అంగన్వాడీ టీచర్లు జ్యోతి, హేమలత, ఫహీమున్నీస తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా అన్నదానం చేసి దాతృత్వం చాటిన

## లయన్ బుద్ధ భాగ్యరాజ్.

ఆన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం.అన్నదానంతో పుణ్యం, పురుషార్థం సంక్రమిస్తాయి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 15 :



లయన్ బుద్దభాగ్యరాజ్ నిస్వార్థంగా అన్నదానం చేసి దాతృత్వం చాటారు. భాగ్యరాజు జన్మదినం పురస్కరించుకొని శ్రీ షిర్డీ సాయి సేవా ట్రస్ట్ భవన్ లో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ బుద్ధ భాగ్యరాజ్ మాట్లాడుతూ ఆన్నార్థులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం అని, అన్నదానంతో పుణ్యం, పురుషార్థం, సంతోషం సంక్రమిస్తాయన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడంలో ఉన్న సంతృప్తి సంతోషం మరి ఎందులోకూడా లేదని ఉద్ఘాటించారు. అంతేగాకుండా మనలో మంచి స్వభావాన్ని పెంపొందించి ధర్మాన్ని నిలబెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పర్ భాయ్, కాంగ్రెస్ యంగ్ డైనమిక్ లీడర్ కమ్మరి రమేష్, కిష్టాపూర్ మన్నె రవి, గరిగె నర్సింగ్ రావు, రాము, అచ్యుత్ రెడ్డి, తాటి విశ్వం, సత్యనారాయణ యాదవ్, బల్ రాంరెడ్డి, ఆకుల కుమార్,మహేష్ యాదవ్,రమేష్, శ్రీనివాస్,రవికాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రజల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాం మాజీ మంత్రి

మహేశ్వరం మండలంలో కళ్యాణలక్ష్మి %ఏ% షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ %-% ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలంలో అర్హులైన 180 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు బిఆర్ఎస్ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆడపడుచుల పెళ్లిళ్లకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచే ఈ పథకాలు ఎంతో మంది కుటుంబాలకు దీవెనలుగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు. అయితే ఈ సందర్భంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఆమె వ్యాఖ్యలు ఇలా కొనసాగాయి:"ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కదాన్ని అయినా ఈ ప్రభుత్వం నెరవేర్చిందా? ఎన్నికల సమయంలో మహిళల ఆర్థికాభివృద్ధి, బంగారం, నగదు సహాయం వంటి అనేక గ్యారంటీలు ఇచ్చారు. కానీ ఇప్పటివరకు అమలు జరిగినదేదీ లేదు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు 180 తులాల బంగారాన్ని ఈరోజు చెక్కులు అందుకున్న వారికి ఈ ప్రభుత్వం బాకీ ఉందని ప్రజల హక్కుల కోసం మేము పోరాడుతూనే ఉంటాం," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల తహసీల్దార్ సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతమైన భూభారతి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో నిర్వహించిన భూభారతి పథకం కార్యక్రమానికి గ్రామస్తులు విశేష స్పందన చూపారు. భూములకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారార్థం ప్రభుత్వం ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 198 దరఖాస్తులను తహసీల్దార్ చందర్ స్వీకరించారు. భూ హక్కుల పత్రాల్లో సవరణలు ఖాతా భేదాలు వారసత్వ లావాదేవీలు వంటి అంశాలపై స్థానిక రైతులు భూ యజమానులు సమస్యలను అధిక సంఖ్యలో వినిపించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ చందర్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి తగిన పరిష్కారాన్ని అందిస్తాం. భూభారతి పథకాన్ని గ్రామస్థులు చక్కగా వినియోగించుకుంటుండడం సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోటకూర వెంకటేశ్వర్లు టీడీపీ నాయకుడు మరీదు బరకయ్య యువజన కాంగ్రెస్ నాయకుడు బుంగ నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనఎస్సైనుమర్యాదపూర్వకం గా కలిసిన ఇరుగు జానేస్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ పోలీస్ స్టేషన్ నందునూతనముగా ఎస్ హెచ్ ఓ గా బాధ్యతలు చేపట్టిన పొదిలి వెంకన్న ఎస్ఐ ని బోనకల్ మండల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఇరుగుజానేసు ముష్టికుంట్ల గ్రామ అధ్యక్షుడు ఎస్.కె షరీఫ్ మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్ ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్ కే నభి సాహెబ్ మండల యూత్ అధ్యక్షుడు మంద నాగరాజు పొదిలి వెంకన్న ఎస్సై ని శాలువా కప్పి స్వీట్లు తో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# 75 సంవత్సరాల చరిత్ర తిరగరాసినా కోలనుగూడ బీరప్పజాతర...

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పరిధిలో కొలనుగూడ గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవీల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. అంతకుముందు బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించి అమ్మవారికి స్వామివార్లకు కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది ఈ సందర్భంగా బీరప్ప స్వామి కామరాతి దేవి ప్రత్యేక పూజలు భక్తులు మధ్య ఆధ్యాత్మిక శాంతిని పంచుకున్నారు అనంతరం మహోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ హిందూ సంప్రదాయాలను కార్యక్రమాలను ప్రజల ఐక్యతను సంస్కృతులను గ్రామాలలో విలువలను పెంచుతాయి అని మాట్లాడం జరిగింది ఈ కార్యక్రమానికి కురుమ కులస్తులు పెద్ద కురుమ బండ శ్రీనివాస్ కురుమ సెల్వాజీ రాసూరి కరణ్ కురుమ బండ వేణుగోపాల్ కృష్ణ కురుమ బండ రాజు కురుమ గోరికల బీరప్ప కురుమ బండ మల్లేష్ కురుమ కర్రె రామకృష్ణ బండ వేణు కురుమ బండ మహేందర్ కురుమ బండ దేవేంద్ర కురుమ గౌర శ్రీశైలం బండ శ్రీకాంత్ కురుమ కర్రె యాదయ్య కురుమ బండశలం కురుమ బండ కుమార్ కురుమ రాసూరి వేణు కుమార్ కురుమ బండ జగన్ కురుమ బండ కృష్ణ కురుమ రాసూరి శ్రీకాంత్ కురుమ బండ శ్రీనివాస్ కురుమ రాసూరి యాదయ్య కురుమ బండ జగన్ కురుమ బ%శీ%డ బండ మల్లేష్ ట్రాక్టర్ సోమ నందం కురుమ బండ శంకరయ్య రసూరి మల్లయ్య సోమ గణేష్ సోమ కృష్ణ గోరీకల సత్యనారాయ బ%శీ%డ రాము కురుమ గౌర శ్రీను కురుమ రాసూరి సాయి కుమార్ కురుమ గ్రామ కురుమ మరియు కందుకూరు మండలం వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి భక్తులు శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి వేషాధారణలతో కులం కూడా గ్రామం అంగరంగ వైభవంగా జరిగింది.





## ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలుఅందించిన కల్లూరి హరికృష్ణ

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, మే 15 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పాంబండ గ్రామానికి చెందిన శ్రీ నిజ్జన సత్యనారాయణ పోచమ్మ కూతురు లావణ్య వివాహానికి శివంపేట మండల్ తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ గారు వారి సొంత నిధుల నుండి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రసిడెంట్ తాటికొండ రాజశేఖర్ గౌడ్, మరియు రైతు సంగాల అధ్యక్షుడు అక్కమొల్ల మైసయ్య యాదవ్,తాజా మాజీ ఉపసర్పంచ్ చింతకడి భూమయ్య, తాటికొండ రమేష్ గౌడ్, తాటికొండ నవీన్ గౌడ్, తూప్రాన్ రాజు, దుబ్బ రాజు, తలారి చంద్రశేఖర, వడ్ల భాస్కర్ నాగనోల్ల ఆంజనేయులు,పెద్ద గొల్ల శివులు, మాదిగి యాదగిరి, దుబ్బ ఆంజనేయులు, గొల్ల మల్లేష్, తురుక షాదు,అక్కమొల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివాహ మహోత్సవ వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చాట్ల రంజిత్ - వజ్రమ్మ దంపతుల మనవడు చాట్ల ప్రభాకర్ - కవిత దంపతుల ప్రధమ కుమారుడు అనిల్ మమత వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కల్లూరు మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిఏసిఎస్ చైర్మన్ పాలెపు రామారావు పాల్గొన్నారు. ఈ వివాహ కార్యక్రమంలో ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం ఆర్ సి ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు మోదుగు బాబురావు చాట్ల కృష్ణయ్య (కానిస్టేబుల్) చాట్ల వినోద్, తాతయ్యలు - నాయనమ్మలు తాతయ్యలు - అమ్మమ్మలు పెదనాన్నలు - పెద్దమ్మలు బాబాయిలు - పిన్నమ్మలు మేనమామలు - మేనత్తలు అక్కలు - బావలు, తమ్ముళ్ళు చెల్లెళ్ళు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి పల్లకి సేవ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 15:

మెదక్ జిల్లా.శివంపేట మండల దొంతి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవంలో మరియు పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి గారు, మెదక్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం రావ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా, బవనగారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలం ముఖ్య నాయకులు, దొంతి గ్రామ ప్రజలు, దొంతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## 2018లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచి...అధికార దాహంతో బిఆర్ఎస్ లోకీ వెళ్లావు

కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కులేని స్థానిక శాసన సభ్యురాలు దేవ భాస్కర్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ లోని నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ......కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కి లేదు అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటి లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు పంపిణి చేస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం దివాళా కోరుతనానికి నిదర్శనమన్నారు.మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వందల కోట్లతో అభివృద్ధి జరగడం. మరియు స్కిల్ యూనివర్సిటీ ఫ్యూచర్ సిటీ వంటి పనులనుమతిభ్రమించి కాంగ్రెస్ పార్టీపై అనవసర ఆరోపణలు చేస్తూ నిందలు వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు వీరు ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో వీరికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత ప్రయాణం, విద్యుత్, గ్యాస్, అందిస్తుందని సన్నాబియ్యం పంపిణి చేస్తుండటం జిర్ణించుకొని సబితమ్మ విమర్శలు చేస్తుండన్నారు.గత 15 నెలలుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లక్షల రూపాయలను స్థానిక ఎమ్మెల్యేగా మీ చేతుల మీదుగా ప్రజలకు అందిస్తుంది కనిపించడం లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 56 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు, జల్ పల్లి లో ఎన్నికల ముందు వేసిన శిలాఫలకాల అభివృద్ధి ఎక్కడ ఉందన్నారు.ఎమ్మెల్యే గా ఎన్నికై నప్పటినుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం లో ఎన్ని అభివృద్ధి పనులకు సిఫారసు చేశారో తెలపాలని లేదా మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అన్నీ విధాలుగా రాజకీయంగా హెూదాలు కల్పించింది మర్చిపోయి, ఎమ్మెల్యేగా, మంత్రిగా అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ, 2018 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో గెలిచి అధికార దాహంతో ఆనాటి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళి మంత్రి అయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నానా ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర వారిదన్నారు.నోటి నుండి కాంగ్రెస్ పార్టీ అనే పదాన్ని కూడా ఉచ్చరించే నైతిక అర్హత లేని వ్యక్తి ఎవరైనా రాష్ట్రంలో ఉన్నారంటే వారు మన స్థానిక శాసన సభ్యురాలని తీవ్రంగా విమర్శించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు షైక్ జహంగీర్, తయ్యాబ్ దహని, సయ్యద్ అబ్దుల్ రౌఫ్, మస్నా రవికుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, బి యాదగిరి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు...



## ఎంపీ వద్దిరాజుకు డోకుపర్తి ఆహ్వానం

ప్రజాగొంతుక/ జూబ్లీహిల్స్ /మే /15

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు డోకుపర్తి సుబ్బారావు కలిసి ఈనెల 23వతేదీన జరిగే తన కూతురు పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు.సుబ్బారావు-గోపీలక్ష్మీ దంపతుల ఏకైక కూతురు లోహిత పెళ్లి హైదరాబాద్ రాంపర్తి వాస్తవ్యులు పబ్బ బాలశేఖర్-ప్రసన్న దంపతుల ఏకైక కుమారుడు మణిదీప్ తో ఈనెల 23వతేదీ రాత్రి 9:27గంటలకు ఖమ్మంలోని గాంధీచౌక్ వాసవి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో జరుగుతుంది. ఈ సందర్భంగా సుబ్బారావు తన బంధువులు సముద్రాల సత్యనారాయణ,మూర్తిలతో పాటు గురువారం మధ్యాహ్నం ఎంపీ వద్దిరాజును కలిసి శుభలేఖను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

## అందాల పోటీలు వద్దు యువతకు ఉద్యోగ ఉపాధి కావాలి

డివైఎఫ్ఐ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మన తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని రోజులనుంచి రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే గురువారం రోజున యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ కి వెళ్తున్నారు.డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అందాల పోటీని అడ్డుకోవాలని పిలుపునిచ్చింది.కాబట్టి అందాల పోటీనీ అడ్డుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డివైఎఫ్ఐ నాయకులను ముందస్తు అరెస్టులు చెసింది.చౌటుప్పల్ మండలంలో సుమారు 13 మంది డివైఎఫ్ఐ మండల నాయకులను అరెస్టు చేయడం జరిగింది. అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్ మాట్లాడుతూ ఒకపక్క మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం అప్పుల్లోనే ఉంది అంటూనే అందాల పోటీకి కోట్ల రూపాయలను వృధా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. యువతకు కావాల్సింది ఉద్యోగం ఉపాధి అవకాశాలు కానీ,అందల పోటీలు కాదని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు.ముందస్తు అరెస్ట్ అయిన నాయకులు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్ చౌటుప్పల్ మండలం ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ మండల సహాయ కార్యదర్శి మానే కుమారస్వామి జంగిలి సాయినాథ్ బర్రె శశిధర్ తదితరులు అరెస్టు అయ్యారు.





## కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో కైసర్ నగర్ లో రోడ్డు ప్రారంభం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా సమ్యసపై స్పందించి జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 22,00,000 రూ మంజూరు చేయించి గురువారం రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ షఫీ, సమీర్ ఖాన్, ఐమధ్, ఎం. డీ అజీమ్, ఎం. డీ ఇమ్రన్, ఆసిఫ్ ఖాన్ , శారీఫ్, గఫ్ఫార్, మహేందర్, ఎం. డి ఆసిఫ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

భూమి పూజలో పాల్గొన్న కందుకూరు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అన్నొజిగూడ గ్రామం నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామంలో ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ . ఈ కార్యక్రమం లో అన్నోజిగూడ మాజీ సర్పంచ్ దశరథ్ కాంగ్రెస్ మండల్ నాయకులు ఢిల్లీ కృష్ణ ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు లు సుధాకర్ లబ్ధిదారులు సవిత శ్రీనివాస్ గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.



# బంగారం ధర ఒక్క గంటలోనే రూ.5000 పతనం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బంగారం ధరలు గంట గంటకు తగ్గిపోతున్నాయి. అవును మీరు వింటున్నది నిజమే అమెరికా కమోటిడి కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ధరలు చూసినట్లయితే, గంటల వ్యవధిలోనే బంగారం ధర దాదాపు 50 డాలర్ల చొప్పున పడిపోతూ ఉంది. ఈ లెక్కన చూసినట్లయితే బంగారం ధరలు రిటైల్ మార్కెట్లో కూడా భారీగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో అసలు బంగారం ధరలు ఎందుకు తగ్గుతున్నాయి... బంగారం ధరలు ఎంతమైనా తగ్గవచ్చు వంటి వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.బంగారం ధరలు ప్రపంచవ్యాప్తంగా భారీగా తగ్గిపోతున్నాయి. కమోడిటీ మార్కెట్లో బంగారం ధర గంటకు గంటకు తగ్గిపోతుంది. బంగారం ఫ్యూచర్స్ మార్కెట్లో గమనించినట్లయితే అమెరికాలో ప్రస్తుతం ఒక ట్రాయ్ ఔన్స్ (31.2 గ్రాములు) బంగారం ధర 3120 డాలర్ల వద్ద ఉంది. అదే ఉదయం బంగారం ధర 3180 డాలర్ల వద్ద ఉంది. కేవలం ఒక గంట వ్యవధిలోనే బంగారం ధర 60 డాలర్లు తగ్గింది. అంటే కేవలం ఒక గంట వ్యవధిలోనే బంగారం ధర 5 వేల రూపాయలు తగ్గింది. దీన్ని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు పసిడి ధరలు ఏ రేంజ్ లో పతనం అవుతున్నాయో ఇక్కడ మనం చూడవచ్చు.ప్రస్తుతం హైదరాబాదులో దేశీయ మార్కెట్ పరిస్థితిని చూసినట్లయితే బంగారం ధర 24 క్యారెట్ల 10 గ్రాములకు గాను 95000 రూపాయల సమీపంలో ఉంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర చూసినట్లయితే ఒక తులం రూ. 87000 రూపాయల వద్ద ఉంది. నీ లెక్కనే చూస్తే బంగారం ధరలు భారీగా తగ్గాయి అని చెప్పవచ్చు. గతంలో బంగారం ధర రూ. 1 లక్ష రూపాయలు దాటి ముందుకు దూసుకెళ్లింది. అక్కడి నుంచి బంగారం ధరలు నెమ్మదిగా తగ్గుతూ వస్తున్నాయి. ప్రస్తుతం బంగారం ధరలు తగ్గడానికి అమెరికా చైనా మధ్య ట్యారిఫ్ యుద్ధం ముగింపునకు రావడమే ఒక కారణం అని చెప్పవచ్చు. ప్రస్తుతం టారిఫ్ ధరలు 90 రోజుల పాటు భారీగా తగ్గిస్తూ రెండు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం నేపథ్యంలో అటు స్టాక్ మార్కెట్లు కూడా భారీగా పెరిగాయి ఫలితంగా పసిడి ధరలు భారీగా తగ్గుతున్నట్లు గమనించవచ్చు.బంగారం ధరలకు స్టాక్ మార్కెట్ కు అవినాభావ సంబంధం ఉందన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఎందుకంటే ఎప్పుడైతే స్టాక్ మార్కెట్లో నష్టాలు భారీగా ఉంటాయో అప్పుడు బంగారం ధరలు భారీగా పెరుగుతాయి. స్టాక్ మార్కెట్లో ఎప్పుడైతే లాభాల్లో ఉంటాయో అప్పుడు బంగారం ధరలు భారీగా తగ్గుతాయి. ఎందుకంటే బంగారాన్ని ఇన్వెస్టర్లు ఒక సేఫ్ పెట్టుబడిగా భావిస్తారు. కనుక స్టాక్ మార్కెట్ పతనం అయినప్పుడు తమ పెట్టుబడులను స్టాక్ మార్కెట్ నుంచి ఉపసంహరించి బంగారంలో పెట్టుబడి పెడుతుంటారు. అలాగే స్టాక్ మార్కెట్ లాభాల బాటలోకి ప్రవేశించగానే ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం నుంచి ఉపసంహరించి స్టాక్ మార్కెట్లో పెడుతుంటారు. దీంతో బంగారం ధరలు భారీగా హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. అయితే డాలర్ విలువ కూడా బంగారం ధరను నిర్ణయిస్తుంది. సాధారణంగా డాలర్ విలువ పెరిగినప్పుడు బంగారం ధరలు తగ్గుతుంటాయి.



# చిన్నారుల నాట్య ప్రదర్శన..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజా గొంతుక ):

జోగులాంబగద్వాలజిల్లా కేటిదొడ్డి మండల కేంద్రంలో ద్యావర సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నాట్య ప్రదర్శనలో పాల్గొన్న గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి పాల్గొని చిన్నారులను అభినందించారు.

# కలెక్టర్లతో కేసీఆర్ కాళ్లు మొక్కించుకున్నప్పుడు

# ఆత్మగౌరవం గుర్తుకు రాలే..? శకుంతల రెడ్డి ఫైర్

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-**



తెలంగాణ ఆడబిడ్డలతో సుందరీమణుల కాళ్ళు కడిగించి రాష్ట్ర మహిళల ఆత్మగౌరవానికి ప్రభుత్వం అవమానం కల్గించిందని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేస్తోన్న విమర్శలకు సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బీఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని.. కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజన సంప్రదాయంలో గుళ్లలోకి కాళ్ళు కడుగుకొని వెళ్తారు.గిరిజన సంప్రదాయం ప్రకారం మిస్ వరల్డ్ పోటీదారులు కూడా కాళ్లు కడుక్కుని రామప్ప ఆలయంలోకి వెళ్లారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి మిస్ వరల్డ్ పోటీదారు కాళ్లకు నీళ్ళు పోసింది. దానిని పట్టుకొని ప్రభుత్వం తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని బద్నాం చేస్తున్నారని ఆమె ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తోందని.. చిన్న విషయాన్ని కూడా రాష్ట్ర సెంటిమెంట్?కి ముడిపెడుతోందని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారనన్న సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి తెలంగాణ ప్రభుత్వం మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగిస్తే.. అందరి కాళ్లు కడిగించాలి కదా..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇవాంక ట్రంప్ హైదరాబాద్ వచ్చినప్పుడు ఆమె తోక పట్టుకొని తిరిగిన కేసీఆర్.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్?ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కాదా..? మీ దురహంకారానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారని అన్నారు. తెలంగాణ పేరునే మీ పార్టీ పేరులో నుంచి తీశారు.. అలాంటి మీకు తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఈమధ్య సబితా ఇంద్రారెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని.. ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసన్నారు. వాస్తవాలు మాట్లాడు.. అబద్ధాలు కాదని సబితా ఇంద్రారెడ్డికి చురకలంటించారు. ఇప్పటికైనా అబద్ధాలకు అంబాసిడర్?గా మారకని సబితాను ఎద్దేవా చేశారు. అధికారం పోయాక ప్రజలు, ఆత్మగౌరవం గుర్తుకు మీకు వచ్చిందా..? అని బీఆర్ఎస్ నేతలను సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు కేతిరెడ్డి శకుంతలా రెడ్డి కడిగిపారేశారు.








# రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం విద్యా ప్రగతి పై పెద్దపీట వేస్తుంది

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిదిమే 15)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమం విద్యా ప్రగతి పై పెద్దపీట వేస్తుందని మైనార్టీ కమిషన్ చైర్మన్ తారీకు అన్సారి సాహెబ్ గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో మైనారిటీ సంక్షేమం, విద్యా ప్రగతిని కమిషన్ సభ్యులు కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కళాశాలలు, పాఠశాలల్లో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు సాధించిన పోస్టర్స్ ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ తో కలిసి ఆవిష్కరించారు.

# ప్రభుత్వ ఐటిఐ గద్వాల నందు జాబ్ మేళా...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజా గొంతుక ):

అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో ఉన్నప్రభుత్వ ఐ.టి.ఐ గద్వాల, నందు జాబ్ మేళా 17-05-2025 నాడు నిర్వహించడం జరుగుతుంది ఇట్టి జాబ్ మేళా కు కే ఎల్ గ్రూప్ వారి ఎస్ కె సేఫ్టీ వింగ్ వారు పాల్గొనడం జరుగుతుంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్,ఐ. టి. ఐ, డిప్లొమా పాసైన అభ్యర్థులు (బాలుర మరియు బాలికలు ) వినియోగించుకోవలసినది గా ప్రభుత్వ ఐ. టి. ఐ ప్రిన్సిపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక జిరాక్స్ సెట్ తీసుకొని తేదీ 17-05-2025 నాడుఉదయం 10:00 గంటలకు గవర్నమెంట్ ఐ.టి.ఐ గద్వాల నందు హాజరు కాగలరని ప్రిన్సిపల్ ఎస్.వి.వి సత్యనారాయణ గారు ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాకు సంబందించిన మరిన్ని వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు,

1. 9110523925
2. 8341441763




# రాష్ట్ర ముఖ్యమంత్రిరానున్ననేపథ్యంలోపూర్తిఏర్పాట్లు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఇందిర సౌరగిరి జల వికాస పథకం గిరిజనులకు వరం,



మాచారంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర సౌరగిరి జల వికాస పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 18న రానున్న నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు అందుకు అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ మేరకు గురువారం సభకు సంబంధించి ఏర్పాట్లను అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రారంభించనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిర సౌరగిరి జలవికాస పథకం ప్రారంభానికి ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వయంత్రాంగం పూర్తి స్థాయిలో ప్రత్యేక భద్రత కల్పిస్తూ చేస్తోందన్నారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారుల బృందం ప్రణాళిక ప్రకారం సమన్వయంతో తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిర సౌర గిరి జల వికాస పథకం ద్వారా గిరిజనుల సమగ్ర అభివృద్ధికి, గిరిజనుల భూముల అభివృద్ధికి, సాగునీటి సదుపాయాలను కల్పించడంతో పాటు వారి జీవనోపాధి మెరుగై ఉన్నత స్థాయికి ఎదిగేలా రూ. 12,600 కోట్ల వ్యయంతో ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. దీనిలో మొత్తం 6 లక్షల ఎకరాల గిరిజనులకు సంబంధించిన భూములు ఈ పథకానికి ఎంపిక కావడం వల్ల 2.10 లక్షల మంది గిరిజన రైతులు లబ్ధిపొందుతారని ఇది ఎంతో సంతోషకరమని వివరించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ గిరిజన ప్రజల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాస పథకంకు సంబంధించి సభావేదిక, తదితర పనులను పకడ్బందీగా పూర్తి చేస్తున్నామని... ఈ విషయంలో జిల్లా యంత్రాంగం ప్రణాళికబద్ధంగా సమన్వయంతో వారికి అప్పగించిన పనులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నారని తాను సైతం ఎప్పటికప్పుడు పనులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా హెలీపాడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు సంబంధించిన పార్కింగ్కు సంబంధించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు చేయడంతో పాటు స్వయంగా పర్యవేక్షించి ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఈ ప్రాంతంలో మొక్కలను నాటడంతో పాటు బోరుబావులు, సౌర విద్యుత్తుతో బోరుబావుల పంపులను అవి అందించే నీటి సామర్థ్యాన్ని కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో త్వరితగతిన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని ఈ విషయంలో అధికారులకు అప్పగించిన పనులను బాధ్యతాయుతంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని...ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి, డీటీడీఓ అధికారి ఫిరంగి పంచాయతీ అధికారి రాంమోహన్, డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు, అచ్చంపేట ఆర్డీవో మాధవి, ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం, జగన్, ఆర్డబ్ల్యుఎస్ అధికారిణి హేమలత, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 15 (ప్రజా గొంతుక):**







గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం వివిధ గ్రామానికి సంబం ధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగాలబ్ధిదారులకుఅందజేశారు.సీఎం సహాయం నిధి ద్వారా 85 మందికిలబ్ధిదారులు2కోట్ల,50లక్ష,1000రూపాయిలు మంజూరు కావడం జరిగినది . బి.పరశురా ముడు %ం/శీ% బి లక్ష్మన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. బేబీ లాస్య శ్రీ %ఒ/శీ% ఆంజనేయులు గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.గుండ్రవెల్లి లేజర్ %ం/శీ% గుండ్రవెల్లి లేజర్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.జి. తిమ్మప్ప %ం/శీ% తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. ఎండి. అలీ %ం/శీ% ఉస్మాన్ సాబ్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. శివ రాముడు %ం/శీ% హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.హరిజన తిమ్మప్ప %ం/శీ% తిమ్మయ్య కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. ఈ. సరోజ %ఒ/శీ% రామన్ గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.లేట్ జలీల్ %ఒ/శీ% రామన్ గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.బోయ భీమేష్ %ం/శీ% గట్టు నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 54000 రూపాయల చెక్కును.యొకటి జయ రాములు %ం/శీ% గట్టు నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 52000 రూపాయల చెక్కును. మునీంద్రా మంగళి %ం/శీ% వెంకటేష్ కు (చికిత్స) నిమిత్తం 50000 రూపాయల చెక్కును.శశికళ్ %ఒ/శీ% శశికళ్ కు (చికిత్స) నిమిత్తం 48000 రూపాయల చెక్కును. రాము %ం/శీ% రాజు నాయక్ కు (చికిత్స) నిమిత్తం 48000 రూపాయల చెక్కును. ఎ . భీమేష్ %ం/శీ% ఏ . చిన్న లింగన్న కు (చికిత్స) నిమిత్తం 48000 రూపాయల చెక్కును. డి. . అనిల్ కుమార్ %ం/శీ% నాగరాజు కు (చికిత్స) నిమిత్తం 48000 రూపాయల చెక్కును.బోయ నక్క జములమ్మ %ఒ/శీ% హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 44,000 రూపాయల చెక్కును.నర్సమ్మ %ఒ/శీ% నాగప్ప కు (చికిత్స) నిమిత్తం 43500 రూపాయల చెక్కును. జి. పార్వతీ %ఒ/శీ% శంకరప్ప కు (చికిత్స) నిమిత్తం 42000 రూపాయల చెక్కును. హరిజన వసంత్ %ం/శీ% హరిజన తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 42000 రూపాయల చెక్కును. అయ్యన్న హరిజన %ం/శీ% ముఖాన్న కు (చికిత్స) నిమిత్తం 38000 రూపాయల చెక్కును. సుశీల %ఒ/శీ% ఆంజనేయులు గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 36,000 రూపాయల చెక్కును. కాపా శివరాం రెడ్డి %ం/శీ% తిమ్మారెడ్డి కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును. రెడ్డి వీర %ం/శీ% నరసింహారెడ్డి కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును. గోవింద్ %ం/శీ% నల్లన్న కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును. వి . సుదర్శన్ %ఒ/శీ% వి . మాణిక్యమ్మ కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును. ఈ . జగన్నాథ గౌడ్ %ం/శీ% ఈ . చిన్న మల్లన్న గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 36000 రూపాయల చెక్కును. నరేషమ్మ %ం/శీ% నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 35000 రూపాయల చెక్కును. మోర్సుబై రాధమ్మ %ఒ/శీ% గోవిందు కు (చికిత్స) నిమిత్తం 30500 రూపాయల చెక్కును. నరేష్ %ం/శీ% చిన్న ఆంపయ్య (చికిత్స) నిమిత్తం 35000 రూపాయల చెక్కును. హరిజన పెద్ద తిమ్మప్ప %ం/శీ% హరిజన కిష్టప్ప కు (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును.మాలిపాటెల్ ప్రతాప్ గౌడ్ %ం/శీ% బాసన్ గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును.ఈ గోవిందమ్మ %ఔ/శీ% హనుమంతు గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 34000 రూపాయల చెక్కును. మాస్టర్. గౌతమ్ %ం/శీ% ఇందు వాసి పరశురాముడు కు (చికిత్స) నిమిత్తం 32000 రూపాయల చెక్కును. కే చిన్న ఉరుకుందు %ం/శీ% కె . బతుకన్న కు (చికిత్స) నిమిత్తం 32,000 రూపాయల చెక్కును. కే రమేష్ %ం/శీ% కె . నారాయణ కు (చికిత్స) నిమిత్తం 32,000 రూపాయల చెక్కును. మాస్టర్ విశ్వాస్ %ం/శీ% నాగప్ప కు (చికిత్స) నిమిత్తం 32,000 రూపాయల చెక్కును. ఉప్పరి యాంకోబులు %ఒ/శీ% లక్ష్మన్న కు (చికిత్స) నిమిత్తం 32,000 రూపాయల చెక్కును. శంకరప్ప %ూా/శీ% హమన్న కు (చికిత్స) నిమిత్తం 30,000 రూపాయల చెక్కును.కే . నర్మదా %ఒ/శీ% కే . గోవిందు కు (చికిత్స) నిమిత్తం 30,000 రూపాయల చెక్కును. కే . ఉరుకుందు %ూా/శీ% సవారీ కు (చికిత్స) నిమిత్తం 30,000 రూపాయల చెక్కును. యం.గోవిందు %ూా/శీ% తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 30,000 రూపాయల చెక్కును. రాజు %ం/శీ% నడిపిన్న కు (చికిత్స) నిమిత్తం 28000 రూపాయల చెక్కును.వీరేష్ %ం/శీ% చిన్న తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 28000 రూపాయల చెక్కును.వెంకటేష్ %ం/శీ% కిస్టాచారి కు (చికిత్స) నిమిత్తం 26,000 రూపాయల చెక్కును. జి సురేష్ %ం/శీ% జి శివప్ప కు (చికిత్స) నిమిత్తం 26,000 రూపాయల చెక్కును. మాస్టర్ మల్లికార్జున్ %ఎ/శీ% సుజాత కు (చికిత్స) నిమిత్తం 24,000 రూపాయల చెక్కును. కే . శ్రీలత %ఒ/శీ% మహేశ్వర్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 23,000 రూపాయల చెక్కును. మాదిగ రాజ్ కుమార్ %ం/శీ% మాదిగ రాజ్ కుమార్ కు (చికిత్స) నిమిత్తం 22500 రూపాయల చెక్కును.జై . మహదేవమ్మ %ఒ/శీ% జై రంగయ్య స్వామి కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును.ఈ . నర్సింహులు గౌడ్ %ం/శీ% నర్సింహులు గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును.జి రాజు %ం/శీ% జి సవారన్న కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును. మాల సరోజ %ఒ/శీ% రంగన్న కు (చికిత్స) నిమిత్తం 22000 రూపాయల చెక్కును. జి . వీరారెడ్డి %ం/శీ% జి నరసింహారెడ్డి కు (చికిత్స) నిమిత్తం 21000 రూపాయల చెక్కును. సువర్ణ %ఒ/శీ% ముని స్వామి కు (చికిత్స) నిమిత్తం 20500 రూపాయల చెక్కును.పూజారి కందేశ్ %ఎ/శీ% పూజారి భీమయ్య కు (చికిత్స) నిమిత్తం 20,000 రూపాయల చెక్కును. అనేమి రెడ్డి %ఎ/శీ% శివారెడ్డి కు (చికిత్స) నిమిత్తం 20,000 రూపాయల చెక్కును. సరోజమ్మ %ఎ/శీ% ఇంజలి పెద్ద ఈరన్న కు (చికిత్స) నిమిత్తం 20,000 రూపాయల చెక్కును. పద్మము %ఒ/శీ% హనుమంతు కు (చికిత్స) నిమిత్తం 19000 రూపాయల చెక్కును. బి. హనుమంతప్ప %ం/శీ% బుద్దన్న కు (చికిత్స) నిమిత్తం 18500 రూపాయల చెక్కును. బండారు ఈరన్న %ం/శీ% బోయ తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును. ఆదాము %ఎ/శీ% ఆదాము కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. మొహద్ మహమూద్ మొహద్ జహంగీర్ కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. సతీష్ కుమార్ %ం/శీ% తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. బోయ శాంతమ్మ %ఒ/శీ% గొట్ట అమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. బేబీ గీతాంజలి వీరేష్ గౌడు కు (చికిత్స) నిమిత్తం 16500 రూపాయల చెక్కును. ఉప్పరి కల్పనా %ఒ/శీ% మల్దన్న కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. భాగ్యమ్మ %ఒ/శీ% యేసన్న కు (చికిత్స) నిమిత్తం 15000 రూపాయల చెక్కును. దులెన్న ఉరుకుందమ్మ ఉరుకుందమ్మ కు (చికిత్స) నిమిత్తం 14500 రూపాయల చెక్కును. మర్తమ్మ శంకరుడు %ం/శీ% యెపోను కు (చికిత్స) నిమిత్తం 14500 రూపాయల చెక్కును. కే . వీరేష్ %ం/శీ% . వీరేష్ కు (చికిత్స) నిమిత్తం 13500 రూపాయల చెక్కును.జయలక్ష్మి %ఒ/శీ% పరశురాముడు కు (చికిత్స) నిమిత్తం 13500 రూపాయల చెక్కును. హైమవతి %ఒ/శీ% తిమ్మప్ప కు (చికిత్స) నిమిత్తం 12500 రూపాయల చెక్కును.సరోజమ్మ %ఒ/శీ% మల్లేష్ కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును. అక్కెమ్మ %ఒ/శీ% జి . పెద్ద నరసప్ప కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును.ఈ . శ్రీరాములు %ఒ/శీ% ఈ . చిన్న ఆంజనేయులు గౌడ్ కు (చికిత్స) నిమిత్తం 12000 రూపాయల చెక్కును. దుర్గమ్మ %ఎ/శీ% దుర్గమ్మ కు (చికిత్స) నిమిత్తం 10500 రూపాయల చెక్కును. గోవిందమ్మ %ఒ/శీ% ఆంజనేయులు కు (చికిత్స) నిమిత్తం 10500 రూపాయల చెక్కును.శశికళ్ %ఒ/శీ% శశికళ్ కు (చికిత్స) నిమిత్తం 9500 రూపాయల చెక్కును. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,%ూాజూ% ఛైర్మన్ వెంకటేష్ , మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రామాంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, సిద్దు, ఆనంద్ గౌడ్, ఆలీ, రంగస్వామి, ఆంజనేయులు గౌడ్ , ప్రవీణ్, నరేందర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి జి.వీరేష్, సెడ్రిక్, ఆంజనేయులు గౌడ్, గోవిందు, రామకృష్ణ నాయుడు, సంతోష్, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మే 20 న సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు ఆధ్వర్యంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ**

**ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్**




మే 20 న జరిగే జాతీయ కార్మిక సమ్మెలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్- సిఐటియు కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున చౌటుప్పల్ మండలం మల్కాపురం లో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మల్కాపురం గ్రామంలోని దేవుని గుడి నుండి ఇండస్ట్రియల్ పార్క్ మీదుగా పారిశ్రామిక ప్రాంతంలో ట్రాక్టర్స్ తో ,మినీ గూడ్స్ తో మే 20 సమ్మె జయప్రదం చేయాలని ,లేబర్ కోడ్ లు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ట్రాక్టర్ ర్యాలీని ట్రాన్స్ పోర్ట్ యూనియన్ కేంద్ర కమిటి సభ్యులు కల్లూరి మల్లేశం , యూనియన్ జిల్లా అధ్యక్షులు యండి పాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ అనుకూల విధానాలు అమలుచేస్తున్నదని విమర్శించారు.29 కార్మిక చట్టాలను రద్దు చేసి మోడీ కార్మిక వ్యతిరేక విధానాలు.అమలుచేస్తున్నాడని ,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియుతో పాటు జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు మే 20 న జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ ల లైసెన్స్ లు ,వాహన రిజిస్ట్రేషన్ లను సైతం నూతన మోటార్ వాహన చట్టం -2019 ప్రకారం ప్రైవేట్ ఏజెన్సీ లకు ఇస్తారని ,అధిక ఫైన్ లు వేస్తారని డ్రైవర్ లకు నష్టం చేసే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ చట్టం రద్దు అయ్యేవరకు జరగబోయే పోరాటాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని మే 20 సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్( సిఐటియు )జిల్లా అధ్యక్షులు యండి పాషా , నాయకులు బత్తుల దాసు,శ్రీనివాస్ రెడ్డి ఎస్డీ ఉమర్,రమేష్ ,బాలరాజు అందోల్ మాత ట్రాక్టర్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష , కార్యదర్శులు స్వామి గౌడ్ , జావీద్,నాయకులుదేవయ్య ,సుంకరి రమేష్ గౌడ్ కృష్ణ ,మధుసూదన్ రెడ్డి , లింగస్వామి,శ్రీనివాస్ రెడ్డి , వెంకట్ రెడ్డి ,సంజీవరెడ్డి,మీసాల రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు .

# వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం : ఎమ్మెల్యే సబిత

**ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.....రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క లాంటి వీర వనితలు పుట్టిన నేలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్లను వరంగల్ మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సబితా ఇంద్రారెడ్డి సీరియస్‌గా స్పందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆడబిడ్డల పరువు తీసింది.తెలంగాణ రాష్ట్రమే కాదు, భారత దేశ మహిళల పరువును ప్రపంచం ముందు తీసిన సంఘటన ఇది. వీర వీరవనితలు రాణి రుద్రమదేవి, సమ్మక్క %-% సారలమ్మలు పుట్టిన నేలపైనే ఈ ఘోర అవమానం జరగడం చాలా బాధాకరం. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం, తుడిపించడం దుర్మార్గమైన,అవమానకరమైన,అత్యంత హీనమైన చర్య..యావత్ మహిళ లోకానికి ఈ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి అని సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, తమ కాళ్ళ మీద తాము నిలబడేలా చేసి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్ళు కడిగించటం ద్వారా ఏ సంకేతాలు ఇస్తున్నారు. ఒకవైపు రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, మరోవైపు విదేశీ అందగత్తెలకు తమ కాళ్లు కడిగి, టవల్‌తో తుడిపించడం దేనికి సంకేతం ఇస్తుంది అని ఆమె ప్రశ్నించారు.గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథతో మహిళల నీటి కష్టాలు తీరిస్తే, నేడు బిందెలా కష్టాలు తెచ్చి పాత రోజులు తెచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది. కానీ ఆడబిడ్డల గౌరవాన్ని తగ్గించిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు. అదేవిధంగా మహిళల ఉసురు తగిలి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా పతనం అవ్వటం ఖాయం అని ఎమ్మెల్యే సబిత హెచ్చరించారు..



# ధాన్యం ఎగుమతిలో లారీల సంఖ్య పెంచి రైతులకు సహకరించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే 15)

గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్, లారీ కాంట్రాక్టర్లతో ధాన్యం ఎగుమతి లారీలు సంఖ్య పెంపుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని , లారీ కాంట్రాక్టర్లు ఎక్కువ లారీలను పంపి కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని లోడింగ్ చేసుకుని మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు,రైతులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# పార్వతమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ మండలం చింతలోనిపల్లి గ్రామానికి చెందిన చింతల పార్వతమ్మ మృతి చెందారు.విషయం తెలుసుకున్న తాలూకా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.




# కన్నుల పండుగగా వేణుగోపాల స్వామి రథోత్సవం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 15:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, దౌంతి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆఖరి రోజు అయిన గురువారం ఉదయం 6 గంటలకు వేద పండితుల, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవ కార్యక్రమం పల్లకి సేవ ఘనంగా నిర్వహించిన వేద పండితులు, ఆలయ ప్రధాన పూజారి, బ్రహ్మోత్సవాలలో చివరి రోజు కావడంతో భక్తజన సందోహంగా మారిన శ్రీ దౌంతి వేణుగోపాల స్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు. శివంపేట మండల తాజా మాజీ జడ్పీటిసి ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా 20వేల రూపాయల విలువ చేసే బిస్లరి వాటర్ బాటిల్స్ ను ఉచితంగా కాలయానికి వచ్చే భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. గ్రామ ఆర్యవైశ్య సంఘం తరఫున రథోత్సవం సందర్భంగా పులిహోర పంపిణీ 2000 మంది భక్తులకు అందజేయడం జరిగింది. అలాగే ప్రముఖ వ్యాపారవేత్త, గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా దంపతులు దంపతులు రథోత్సవ కార్యక్రమానికి విచ్చేసినటువంటి 3000 మంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది

# శ్రీ సరస్వతి మాత అనుగ్రహం కొరకు

లక్ష పలకల స్తూపంలో భాగస్వామ్యం కావాలి ప్రజా గొంతుక న్యూస్,(మే15) సూర్యాపేట:



శ్రీ సరస్వతి మాత అనుగ్రహం కొరకు లక్ష పలకల స్తూపం లో భాగస్వామ్యం కావాలనీ పెండుగొండ పీఠాధిపతి శ్రీ శ్రీశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాలస్వామిజి) తెలిపారు.గురువారం శ్రీ కాళేశ్వర సరస్వతి పుష్కరాల లో పాల్గొని మార్గ మధ్యలో సూర్యాపేట లోని శ్రీ వాసవి మాత సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్తా నివాసం లో విడిది చేశారు. ఈ సందర్భంగా భక్తుల నుద్దేశించి స్వామి మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే పుష్కరం ఎంతో పవిత్ర మైనదని తెలిపారు.ప్రతి ఒక్కరు కాళేశ్వరం లో జరిగే సరస్వతీ పుష్కరాల్లో పాల్గొనాలని తెలిపారు.కలియుగం లో నామ స్మరణ ఎంతో పవిత్ర మైనదని తెలిపారు. శ్రీ విద్యాపీఠం శ్రీ శాలిగ్రామ మఠం ట్రస్ట్ వారిచే తెనాలి బుర్రిపాలెం రోడ్డు లోని నూతనంగా ఏర్పాటు చేయబోయే శ్రీ సరస్వతి దేవాలయం లో లక్ష పలకలతో దేశంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ చక్రంతో కూడిన రాతి పలకలను సరస్వతి స్తూపము నిర్మించి ఈ పలకలు నిక్షిప్తం చేయబడునని తెలిపారు. విద్యా అభివృద్ధికి, వ్యాపార అభివృద్ధికి భక్తులందరూ లక్ష పలకల పూజా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. అంతకుముందు స్వామివారిని భక్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. వచ్చిన భక్తులకు సరస్వతీ పుష్కరాల నుండి తెచ్చిన జలమును భక్తుల శిరస్సుపై చల్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపకులు ఈగ దయాకర్ గుప్తా,విజయ లక్ష్మి దంపతులు భక్తులు మిర్యాల శివకుమార్, గోపారపు రాజు, బోనగిరి విజయకుమార్, బెలిదే అంజయ్య, బొల్లం రమేష్ ,కలకోటి నరసయ్య,గుండా శ్రీనివాసు, తేడ్ల ప్రభాకర్,సత్తయ్య, మిర్యాల కవిత,తెడ్ల పల్లవి, ఇమ్మడి పద్మ, హనుమాండ్ల పుష్ప, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..



# మెండు భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం బసంతాపూర్ గ్రామంలో కోమటిరెడ్డి యువసేన అధ్యక్షుడు మెండు భాస్కర్ రెడ్డి సతీమణి మెండు స్వప్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి బసంతపూర్ వెళ్లి మెండు స్వప్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

# భూమి పండగ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ బి రాహుల్

గిరిజనులు సంప్రదాయాలు కాపాడుకోవాలి

ప్రజా గొంతుక మే 15 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



ములకలపల్లి:మండల పరిధి తిమ్మంపేట గ్రామ పంచాయతీలోని రాజీవ్ నగర్ గ్రామంలో గురువారం నాడు ఆదివాసులు జరుపుకుంటున్న భూమి పండుగ లో భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్ పాల్గొని మాట్లాడుతూ.గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు అంతరించిపోకుండా గిరిజన పెద్దలు మరియు యువతి యువకులు కుటుంబ సభ్యులతో కలిసి నేటికీ పాత తరం సాంప్రదాయాల ప్రకారం పండుగ వాతావరణంలా భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమని అన్నారు.భూమి పండుగకు సందర్భంగా గ్రామానికి వచ్చిన ప్రాజెక్టు అధికారిని గిరిజనులు అందరూ కలిసి ఆదివాసి సాంప్రదాయల ప్రకారము ఘనంగా స్వాగతం పలికారు.పండుగలో భాగంగా గిరిజన పెద్దలు యువకులతో కలిసి విలంబులతో కోడిగుడ్డును పూజించి,దానిని వారి దేవుడు ఎదురుగా పెట్టి బాణాలతో పగలగొట్టడం జరిగింది.గిరిజన పెద్దలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు మర్చిపోకుండా ఏ కార్యం తలపెట్టిన ముందుగా గిరిజనుల సాంప్రదాయ ప్రకారం వారి దేవతలను పూజించి పనులు ప్రారంభిస్తారని అన్నారు.అలాగే దుక్కి దున్నే ముందు భూమి పూజలు చేసి విత్తనాలను దేవుని ముందు ఉంచి పూజలు చేసి వాటిని పొలాలలో చల్లితే పంటలు బాగా పండుతాయి అని విశ్వసించి కుటుంబ సభ్యుల వలె అందరూ పూజించిన విత్తనాలను పంచుకొని పొలాల్లో చల్లుకోవడం వారి ఐక్యమత్యానికి నిదర్శనం అని అటువంటి విత్తనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మారుమూల గ్రామమైన గుండాలపాడును జేసీ శర్మ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన సమయంలో ఆ గ్రామాన్ని మొట్టమొదటిసారి సందర్శించి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించారని,35 సంవత్సరాల తర్వాత మా గ్రామాన్ని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సందర్శించి గ్రామంలోని సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకోవడంతో ఆ గ్రామములోని ఆదివాసి గిరిజన ప్రజలందరూ ఆటపాటలతో గిరిజన సాంప్రదాయంతో ఘనంగా స్వాగతం పలికి తమ గ్రామంలోకి తీసుకువెళ్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పిఓ దృష్టికి తీసుకువచ్చారు.మారుమూల గ్రామమైన మా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని,పంటలు పండించుకోవడానికి కరెంటు,బోరు,బోరు మోటర్లు అవసరం ఉన్నదని అలాగే గ్రామంలోని గిరిజన రైతులకు పోడుపట్టాలు లేవని గిరిజనులు పీవో దృష్టికి తీసుకురాగా,ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా రోడ్డు సౌకర్యం,కరెంటు బోరు మోటార్లు అందిస్తానని,పోడు భూముల పట్టాలు పూర్తిస్థాయిలో సర్వే చేసి అందరికీ పోడు పట్టాలు అందేలా కృషి చేస్తానని అన్నారు.అనంతరం గ్రామస్తులు అందరూ కలిసి పిఓని అభినందిస్తూ భూమి పూజలు గాని,గిరిజన సంప్రదాయ ప్రకారం జరుపుకునే పండుగలలో పాల్గొన్న మొట్టమొదటి పీవో మీరేనని అలాగే గిరిజన సంస్కృతిని ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేసినందుకు గ్రామంలోని మహిళలు పిఓను ఘనంగా సన్మానించి,మా గ్రామస్తులంతా ఎంతో అదృష్టం చేసుకుంటే ఒక ఐఏఎస్ ఆఫీసర్ 35 సంవత్సరాల తర్వాత మా గ్రామానికి చేరుకొని మా సమస్యలు విని పరిష్కరించడానికి కృషి చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి మరియు గ్రామంలోని కుల పెద్దలు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ నీళ్లు త్రాగేది ఎలా

చైతన్య యువజన మండలి అధ్యక్షుడు బాషీపంగు సునీల్

ప్రజా గొంతుక న్యూస్,(మే15) సూర్యాపేట:



చివ్వెంల మండలం బండమీది చందుపట్ల నుండి తిమ్మాపురం తదితర గ్రామాలకు వెళ్లే అటువంటి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అయి మూడు నెలలు అవుతునా కనీసం చూసేటటువంటి వారు కరువయ్యారుమిషన్ భగీరథ పైప్ లైన్ పర్యవేక్షించడానికి ఉద్యోగులు ఉన్న కూడా ప్రయోజనం లేకుండా పోయింది గత రెండు మూడు నెలల నుండి 5 నుండి 10 గ్రామల ప్రజలు అపరిశుభ్రమైన వాటర్ ను త్రాగుతున్నారని వాపోయారు. వారికి కలుషితమైన వాటర్ గురించి తెలియకపోవడంతో మిషన్ భగీరథ పై నమ్మకంతో ఆ కలుషిత వాటర్ ని త్రాగుతున్నారని చైతన్య యువజన మండలి సభ్యులు తెలిపారు. చుట్టుపక్కనున్న రైతులు వారికి చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు తక్షణమే ఆ లీకేజీలని మరమ్మత్ చేయాలని యువజన సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన మండలి అధ్యక్షులు భాషీపంగు సునీల్ఎర్ర సుమన్ గోగుల ఎంకన్న ఉపేందర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయు, కార్మిక పెన్షనర్స్

జాయింట్ యాక్షన్ కమిటీ తో ఐఏఎస్ కమిటీ భేటీ

ప్రజా గొంతుక న్యూస్,(మే15) సూర్యాపేట

తెలంగాణ సెక్రటేరియట్ లో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం నియమించిన ఐఏఎస్ ల కమిటీ వివిధ సమస్యలపై తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీతో చర్చించడం జరిగింది. ప్రధానంగా పెండింగ్ లో ఉన్న 5 డి ఎ లను వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వానికి విన్నవించి ప్రకటన వచ్చే విధంగా చూడాలని కోరారు. అదే విధంగా ఆర్థిక భారంలేని సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మరియు జేఏసీ సభ్యులతో కలిసి జేఏసీ జాయింట్ సెక్రెటరీ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీ యు టీ ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.



# డాక్టర్ సుధీర్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్,(మే15) సూర్యాపేట: పట్టణ పరిధిలోని ప్రముఖ అమ్మ హాస్పిటల్ అధినేత డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్మలా హాస్పిటల్ రోడ్ ఎదురు వీధిలో స్వంత హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా డాక్టర్ సుధీర్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి గురువారం శుభాకాంక్షలు తెలియజేస్తున్న బి ఆర్ యస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి, బి ఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు దేశగాని శ్రీనివాస్ గౌడ్,17 వ వార్డు యూత్ అధ్యక్షుడు ఆదిమళ్ల వేణు తదితరులు ఉన్నారు.

# యువకుడు అనుమానాస్పద మృతి

ప్రజా గొంతుక/మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు లో మారుతి టౌన్షిప్ దగ్గర గల రైల్వే ట్రాక్ పక్కన ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.పూర్తి వివరాల్లోకి వెళితే మృతి చెందిన యువకుడు కొడిమ్యాల మండలం రాంసాగర్ కు చెందిన వ్యక్తి గా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి సీఐ నీలం రవి,ఎస్ఐ నరేష్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



ప్రజా గొంతుక / మల్యాలరోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కోట మధుసూధన్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వాటికి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్ అన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. మండల పరిధిలోని నేరెళ్ల గ్రామంలో " ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన", "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన ", "సుకన్య సమృద్ధి యోజన", "అటల్ పెన్షన్ యోజన" పథకాల గురించి వివరిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు. ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి చెందిన నామినీకి అందజేయడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల వల్ల ఎవరైనా డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెర్ప్ సిసి శ్రీనివాస్, విఓఏలు దీవెన, రాధ, కిషన్ తో పాటు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్స స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎం సి హెచ్ కాలనీ

# బాల బాలికలకు వేసవి శిక్షణ శిబిరం

పిల్లలలో నైపుణ్యత వెలికి తీయడమే మా లక్ష్యం అప్స స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్



ప్రజా గొంతుక డెస్క్:హైదరాబాద్ మే 15 :హైదరాబాద్ మహా నగర కేంద్రంలో కవాడిగూడ డివిజన్ ఎం సి హెచ్ కాలనీ కమ్యూనిటీ హాలులో వేసవి శిక్షణ శిబిరాలు అప్స స్వచ్ఛంద సంస్థ బుధవారం రోజున ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెర్బల్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎం మంగ వేసవి శిక్షణ శిబిరాన్ని అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ చిన్నతనం నుండే ఆహార అలవాట్లపై అవగాహన పొందుపరచుకోవాలని అప్స స్వచ్ఛంద సంస్థలు వేసవికాలంలో వివిధ అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అప్స స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్ మాట్లాడుతూ మా అప్స సంస్థ వేసవి కాలంలో శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తూ చరవానికి బానిస కాకుండా పిల్లలలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నాము అన్నారు. అనంతరం బస్తీ పెద్దలు ప్రేమ్ కుమార్ సురేష్ శ్రీధర్ మాట్లాడుతూ అప్సా స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు పేద మధ్యతరగతి వారికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు ముఖ్యంగా వేసవికాలంలో చిన్న పిల్లలు చెడు అలవాట్లు దూరంగా ఉండడానికి కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేయడం అప్స స్వచ్ఛంద సంస్థ ఎంతో అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో అప్స స్వచ్ఛంద కార్యకర్తలు ఊర్ల శ్రావణి ముస్తాల లావణ్య స్వర్ణలత శిరీష అనూష పాల్గొన్నారు.

# ఎప్ సెట్ ఫలితాల్లో

# సత్తా చాటిన గాయత్రి



ప్రజా గొంతుక న్యూస్ సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామానికి చెందిన సుర్నార్ గాయత్రి ఇటీవల జరిగిన ఎప్ సెట్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటింది. రాష్ట్రవ్యాప్తంగా 21066 ర్యాంక్ సాధించడంతో ఆమె తల్లిదండ్రులు సుర్నార్ సుదర్శన్ రావు పాటిల్, తారీక బాయి ఆనందంతో ఉప్పొంగి పోయారు. తల్లిదండ్రుల అధ్యాపకుల ఉత్సాహం, కృషితో మంచి ర్యాంకును సాధించగలరని గాయత్రి తెలిపింది. ఆమెను గ్రామస్తులు అభినందించారు.